# మోడల్ పేపర్

## సర్వ శిక్షా అభియాన్ - ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు - I (2014-2015)

## 3వ తరగతి - తెలుగు

విద్యార్థిపేరు : ............................................................................................ సమయం : 2 గంటలు

క్రమ సంఖ్య : ............................................................................................ మార్కులు : 50

| విద్యా ప్రమాణం | వినడం మరియు మాట్లాడడం | చదవడం - వ్యక్తపరచడం | | స్వీయరచన | సృజనాత్మకత | భాషాంశాలు | | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| | | మౌ॥ | రా॥ | | | పద జాలం | వ్యాకర ణాంశాలు | |
| ప్రశ్నల సంఖ్య | మౌఖికం | | I (10) | II (8) | III (2) | IV (5) | IV (5) | 30 |
| కేటాయించబడిన మార్కులు | 5 | 5 | 10 | 15 | 5 | 5 | 5 | 50 |
| పొందిన మార్కులు | | | | | | | | |
| గ్రేడు | | | | | | | | |

## మౌఖిక పరీక్ష - 10 మార్కులు

**సూచన :** వినడం - ఆలోచించి మాట్లాడడం, ప్రశంస వంటి సామర్థ్యాలలో పిల్లల స్థాయిని మౌఖిక పరీక్ష ద్వారా అంచనా వేయాలి. వీటికి 5 మార్కులు ఉంటాయి.

అదే విధంగా పిల్లలు ధారాళంగా చదవడం గురించి కూడా మౌఖికంగా అంచనా వేయాల్సి ఉంటుంది. దీనికి కూడా 5 మార్కులు ఉంటాయి.

మౌఖిక పరీక్షను రాత పరీక్షకు కొద్ది రోజుల ముందుగానే నిర్వహించుకొని పిల్లల ప్రగతిని నమోదు చేసుకోవాలి.

## రాత పరీక్ష - 40 మార్కులు

**I. ధారాళంగా చదవడం - అర్థం చేసుకోవడం (10 మార్కులు)**

**అ) కింది పేరా చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 మార్కులు**

వరహాలయ్య సిగ్గుతో తలదించుకున్నాడు. తనకు బుద్ధి చెప్పడానికే రామకృష్ణుడు ఇలా చేశాడని అర్థం చేసుకున్నాడు. అప్పటి నుంచి వరహాలయ్య నీతిగా జీవించాడు.

అ) పై పేరాలో 'బతికాడు' అనే పదానికి సమాన అర్థాన్నిచ్చే పదాన్ని గుర్తించి రాయండి?

జ. ............................................................................................

ఆ) ఎవరికి ఎవరు బుద్ధి చెప్పారు?

జ. ............................................................................................

ఇ. పై పేరా ఏ పాఠం లోనిది?

జ. ................................................................................................................

ఈ. వరహాలయ్య ....................తో తలదించుకున్నాడు.

అ) ఆనందంతో ఆ) కోపంతో ఇ) సిగ్గుతో ఈ) భయంతో

ఉ. పై పేరాలో 'అవినీతి' అనే పదానికి వ్యతిరేక పదాన్ని గుర్తించి రాయండి.

జ. ................................................................................................................

**2) కింది గేయకథ లోని వాక్యాలను, చదివి కథానుసారంగా వరుసక్రమంలో ఉంచండి.**

**(5 మార్కులు)**

పిచ్చుకమ్మ చూసింది – కొంగమ్మకు చెప్పింది 1. ................................................

డాక్టరు ఎద్దన్న వచ్చి – పసరు మందు వేసిరి 2. ................................................

అందమైన కుందేలు – గంతులేయబోయింది 3. ................................................

అందరు పరుగెత్తుకొచ్చి – వైద్యుని పిలిపించిరి 4. ................................................

ఎగిరి జారి పడిపోయె – కదల లేక ఏడ్చింది 5. ................................................

## II. <u>రాయడం (స్వీయరచన).</u>

**అ) కింది వ్యాసరూప ప్రశ్నలలో ఏదైనా ఒక దానికి 5, లేక 6 వాక్యాలలో సమాధానం రాయండి.**

**(5 మార్కులు)**

అ) భీముని బలం నీకే ఉంటే ఏయే మంచి పనులు చేస్తావు?

(లేదా)

ఆ) 'ఏమవుతుందో' గేయభావాన్ని సొంతమాటల్లో చెప్పండి.

జ. ................................................................................................................

................................................................................................................

................................................................................................................

................................................................................................................

**2) కింది ప్రశ్నలలో ఏవైనా ఐదు ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

**5 × 2 = 10 మా**

అ) చందమామ వెన్నెలను ఇస్తాడు కదా! చందమామను గురించి రెండు వాక్యాలు రాయండి.

జ. ................................................................................................................

................................................................................................................

ఆ) 'దారి తప్పిన బాలు' నీకు ఎదురైతే ఎలా సహాయం చేస్తావు?

జ. ..........................................................................................................

..........................................................................................................

ఇ) వరహాలయ్య అప్పిచ్చి డబ్బులు ఎక్కువగా వసూలు చేసేవాడు కదా! ఇది సరైనదేనా?

జ. ..........................................................................................................

..........................................................................................................

ఈ) వానలు కురవకపోతే ఏమవుతుంది? రాయండి.

జ. ..........................................................................................................

..........................................................................................................

ఉ) మీ తరగతిలో అందరికంటే బలమైన విద్యార్థి ఎవరు?

జ. ..........................................................................................................

..........................................................................................................

ఊ) గాంధీజీ పాఠం వల్ల నువ్వు తెలుసుకున్న విషయాలు ఏమిటి?

జ. ..........................................................................................................

..........................................................................................................

## III. సృజనాత్మకత

**అ) కింది వాటిలో ఏదైనా ఒక దాన్ని గురించి రాయండి.** **1 × 5 = 5 మా**

**1) కింది గేయాన్ని పొడిగించండి.**

1. పిల్లలం మేం పిల్లలం
పిల్లలం చిరుజల్లులం
ఆటలంటే మా కిష్టం
పాటలంటే ................
..................................
..................................

(లేదా)

**2) రామకృష్ణుడు వరహాలయ్యకు బుద్ధి చెప్పడానికి అబద్ధమాడాడు కదా! అది సరైనదేనా?**

జ. ..........................................................................................................

..........................................................................................................

...............................................................................................................

...............................................................................................................

## IV. పదజాలం. **5 మార్కులు**

**అ) కింది వాక్యంలో గీతగీసిన పదానికి తగిన అర్థాన్ని ఎదురుగా ఉన్న బ్రాకెట్లో ఉంచండి.**

అ) త్రాగే నీటిని <u>వృథా</u> చేయకూడదు ( )

1) ఆడుకోవడం 2) పాడుకోవడం 3) అనవసరంగా వాడడం

ఆ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు వచనాలను మార్చి రాయండి.

చెట్టు మీద పిచ్చుకలు ఉన్నాయి

..................................................

ఇ) కింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.

మొక్క – పువ్వు

..................................................

ఈ) కింది వాక్యంలో దాగి ఉన్న పదాన్ని గుర్తించండి.

భాగహారం లో 'నగ'

..................................................

ఉ) మీరు విలువైనవిగా భావించే రెండు వస్తువుల పేర్లు రాయండి.

1. ............................ 2. ............................

## V. భాషాంశాలు (5 మార్కులు)

1. కింది పదాలలో ద్విత్వాక్షర పదానికి ◯ చుట్టండి. **1 మార్కు**

   నెమలి పింఛం బండిచక్రం వెన్నదొంగ

2. కింది పదాలలో సంయుక్తాక్షర పదానికి ◯ చుట్టండి. **1 మార్కు**

   పుట్టినరోజు రమ్యజడ నీలిమేఘం

3. వాక్యం చివరన ఉంచాల్సిన గుర్తును ............. అంటారు. **1 మార్కు**

4. కింది అక్షరాలలో దీర్ఘాక్షరాలకు ◯ చుట్టండి **1 మార్కు**

   అ, ఉ, ఈ, ఎ, ఓ, ఒ

5. కింది అక్షరాలలో మహా ప్రాణాక్షరాలను గుర్తించి ◯ చుట్టండి. **1 మార్కు**

   క, గ, ఘ, ట, ఠ